ప్రజాశక్తి

శనివారం 20 మే 2023 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

సుందరయ్య ఆశయం

సమసమాజ స్థాపనే

వర్ధంతి సభల్లో సిపిఎం నేతలు
ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు

పుచ్చలపల్లి సుందరయ్య ఆశించిన సమసమాజ స్థాపనకు ఐక్యంగా కషి చేయాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల ప్రియతమ నేత, తెలంగాణా పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలవ్యాప్తంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ కూడళ్లలో సుందరయ్య చిత్రపటాలను ఉంచి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరిగాయి. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అల్పాహారం, పండ్లు, మజ్జిగ, ఇతర పానీయాలు పంపిణీ చేశారు. సిపిఎం, పలు కార్మిక సంఘాలు, అసోసియేషన్ల ఆధ్వర్యాన ఈ కార్యక్రమాలు జరిగాయి. పలుచోట్ల పార్టీ నేతలే కాకుండా పార్టీలకు సంబంధం లేని పలువురు సామాజిక కార్యకర్తలు, సంఘాల నేతలు పాల్గొని సుందరయ్యకు నివాళులర్పించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్, క్రీడా, మహిళా సంఘాల వారు సుందరయ్యకు నివాళులర్పించారు. బాల బాలికలకు కోడిగుడ్లు, అరటి పళ్లు, వాకర్లకు మజ్జిగ పంపిణీ చేశారు. బీసెంట్ రోడ్‌లో పెయింటర్స్, ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిరు వ్యాపారులు జోహార్లర్పించారు. ప్రతిచోటా సుందరయ్య త్యాగనిరతిని గుర్తుచేసేలా ఆయన చిత్రపటాలను ఉంచి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై.నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవడానికి మరో పోరాటం ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

(వార్తలు లోపలి పేజీల్లో)


విజయవాడ లెనిన్ సెంటర్లో నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, బాబూరావు, కాశీనాథ్, శ్రీదేవి తదితరులు



ఉయ్యూరులో జరిగిన సభలో మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు


మైలవరం మండలం పుల్లూరులో స్తూపాన్ని ఆవిష్కరిస్తున్న డివి.కృష్ణ


పెనమలూరు మండలం పోరంకిలో మజ్జిగ పంపిణీ చేస్తున్న వై.నరసింహారావు


బందరులో మళ్లీ పోర్టు సందడి

ముచ్చటగా మూడోసారి ప్రారంభోత్సవం
22న సిఎం చేతుల మీదుగా ప్రారంభం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కష్ణాజిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన మచిలీపట్నం పోర్టు నిర్మాణం పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు రెండుసార్లు పనుల ప్రారంభ కార్యక్రమాలు జరగ్గా, తాజాగా మూడోసారి ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పనులు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం శ్రమిస్తోంది. జిల్లా మంత్రి జోగి రమేష్, నియోజకవర్గ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య తదితరులు అధికారులతో సమావేశమై ఈ కార్యక్రమ సన్నహాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంపిడిసిఎల్) పోర్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. ఎన్‌హెచ్ 216 జాతీయ రహదారికి పోర్టు అనుసంధాన రోడ్డు నిర్మాణం జరుగుతోంది. మరోపక్క నిర్మాణ పనులు ప్రారంభించేందుకు పైలాన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.





మొదటిసారి బందరు పోర్టు పనులకు ప్రారంభోత్సవం చేస్తున్న అప్పటి సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి (పాతచిత్రం)

ఇపిసి పద్ధతిలో ప్రభుత్వం నిర్మిస్తున్న బందరు పోర్టు కాంట్రాక్టును మెగా ఇంజనీరింగ్ సంస్థ టెండరులో దక్కించుకుంది. తొలిదశలో నాలుగు బెర్త్‌ల నిర్మాణానికి రూ. 5,156 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. మెఘా సంస్థ బందరుపోర్టు పనులను రూ.3,988 కోట్లకు దక్కించుకుంది. కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న 33 నెలల వ్యవధిలో పోర్టు మొదటి విడత పనులు పూర్తి (మిగతా 6లో)

ఆర్‌బిఐ నిర్ణయంపై కలకలం

రూ.2 వేల నోటు రద్దుతో పలువురిలో ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్



దేశంలో రూ.2 వేల నోటును చలామణిలో ఉంచరాదని ఆర్‌బిఐ శుక్రవారం సాయంత్రం తీసుకున్న నిర్ణయంపై ప్రజల్లో కలకలం బయలుదేరింది. ప్రజల వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఈనెల 23 నుంచి సెప్టెంబరు 30లోగా బ్యాంకుల్లో సమర్పించి ఇతర కరెన్సీని తీసుకోవచ్చునని ఆర్‌బిఐ ప్రకటించింది. దీనిపై ప్రజల్లో మిశ్రమ స్పందన వస్తోంది. కొంత వరకు నల్లధనం తగ్గడంతో పాటు అవినీతి కూడా తగ్గుతుందని పలువురు అంటున్నారు. కరెన్సీ నగర్‌కు చెందిన ఎం. సాయి మాట్లాడుతూ రూ.2వేలు నోటు తొలుత వచ్చిన సందర్భంలో చిల్లర కోసం ఇబ్బందులు పడ్డామని, అయితే ఇపుడు డబ్బు దాచుకునే వారికి ఈ నోటు వరంగా మారిందని అన్నారు. పెద్ద నోటు రద్దు చేయడం వలన కొంత వరకు అవినీతి, డబ్బు తగ్గుతుందని అన్నారు. ఈ నోట్లు పేద, మధ్యతరగతి ప్రజల వద్ద ఎక్కువగా ఉండే అవకాశం లేదని బ్యాంకర్లు చెబుతున్నారు. అధిక సంఖ్యలో రూ.2 వేల నోట్లు కలిగి ఉన్న వారిలో ఎగువ మధ్య తరగతి, అత్యంత ధనికులు ఎక్కువగా ఉంటారని అంచనా (మిగతా 6లో)

రాజధానిలో 51 వేల ఇళ్ల నిర్మాణం !

నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదన
26న పట్టాల పంపిణీకి సన్నాహాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో పేదలకు ఇస్తున్న స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని, ఈమేరకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. అమరావతిలోని రాజధాని గ్రామాల్లో మొత్తం 51వేల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాజధాని గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని ఆ ప్రాంత రైతులు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం ఇప్పటికే వేగంగా అడుగులు వేస్తోంది. ఈనెల 26న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీకి కూడా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. పట్టాల భూమికి ముందస్తుగా మౌలిక సదుపాయాలతో లే అవుట్ల ఏర్పాటుకు రూ.50 కోట్లు కేటాయించారు. పట్టాల పంపిణీ పూర్తయిన వెంటనే ఇళ్ల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయాలని యోచిస్తున్నారు. ఈమేరకు కేంద్రం నుంచి నిధుల మంజూరుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే 51,392 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యోచిస్తున్న ప్రభుత్వం 47 వేల మందికి ఒక్కో (మిగతా 6లో)


చందర్లపాడులో...


గంపలగూడెంలో...


కొండపల్లిలో...


వత్సవాయిలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమిద్దాం

ప్రజాశక్తి-మైలవరం: దేశ రక్షణ కోసం సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా మండలంలోని పుల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సుందరయ్య స్మారక స్థూపాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆళ్లగుంట పెరుమాళ్లు జెండాను ఆవిష్కరించగా, డివి కష్ణ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డివి కృష్ణ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద పాలన జరుగుతుందని, దేశం విచ్ఛిన్నకర పరిస్థితిలో ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలపై మోడీ పెను భారాలను మోపారని, కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను అణగదొక్కాలని చూశారన్నారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు కూడా మోడీకి వత్తాసు పలుకుతూ ఆయన విధానాలను విమర్శించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మతోన్మాద బిజెపిని సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం గళం వినిపించేది సిపిఎం పార్టీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, మండల కార్యదర్శి రావూరి రమేష్‌బాబు, ఆహ్వాన కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, లంక వెంకటేశ్వరరావు, ఆనందరావు, రావుల సుబ్బారావు, ఆళ్ల అమ్మిరెడ్డి, పత్తిపాటి నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ రూరల్:** నున్న, పి.నైనవరం గ్రామాల్లో సుందరయ్య వర్ధంతి సభలను నిర్వహించారు. సుందరయ్య నిష్కళంక జీవిత విశేషాలను, అశేష త్యాగాలను పిఎన్ఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో గుంటక చిన వెంకటరెడ్డి, పోలారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ బి.శివరాం, కె.శ్రీనివాసరెడ్డి, గుంటక సత్యనారాయణరెడ్డి, హనుమాన్, ప్రభాకర్, గుంటక సుందరయ్య, భీమవరపు వేమారెడ్డి, మాతంగి ఆంజనేయులు పాల్గొన్నారు.


నున్నలో...

చలివేంద్రం ప్రారంభం


ప్రజాశక్తి-నందిగామ: దక్షిణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా నందిగామ రైతు పేటలో చలివేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం నందిగామ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జై రామ్ ప్రారంభించారు. నందిగామ రైతు పేట లోకల్ ఆటో వర్కర్స్ అండ్ రిక్షా యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తొలి రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ సిపిఎం కార్యదర్శి కె.గోపాల్, కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, ఆళ్ల వెంకటరమణ, కత్తి రోజు శ్రీనివాసచారి, చెరుకుమల్లి పిచ్చయ్య, వి శ్రీనివాసరావు, కర్రీ వెంకటేశ్వరరావు, మహేశ్వర వెంకటేశ్వరరావు, జంగా దామోదర్, షేక్ హుస్సేన్, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు పెసరమిల్లి రవి, బాలస్వామి, లాల్ సలాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


నందిగామలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్

సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం

పీడిత ప్రజల ప్రియతమ నేత, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లాలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మజ్జిగను పంపిణీ చేశారు. సుందరయ్య జీవిత విశేషాలను ప్రజలకు వివరించారు.

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయమ్మ గుడి వద్ద జరిగిన సభకు రాము అధ్యక్షత వహించగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ నేటి యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బగ్గవరపు వెంకట రాజారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** సిపిఎం మండల కార్యాలయంలో మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సీనియర్ నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిరెడ్డి మాధవరెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం స్థూపం వద్ద జెండాను సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు పులిబల్ల ఏడుకొండలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చందర్లపాడు:** చందర్లపాడు మెయిన్ సెంటర్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్.కె.హస్సాన్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి సందిపోగు లింగయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ జెండాను షేక్ జహీదా ఎగురవేశారు. సుందరయ్య చిత్ర పటానికి జిల్లా కమిటీ సభ్యులు కోట కల్యాణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, కటారపు గోపాల్, యుటిఎఫ్ జిల్లా నాయకులు మహేశ్వర వెంకటేశ్వరావు మాట్లాడారు. సిపిఎం 18వ వార్డు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించించిన ఉప్పుతోళ్ల కుమారి పాల్గొన్నారు. కంచల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి సుందరయ్యకు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సుందరయ్య చిత్రపటానికి సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, షేక్ గౌస్‌మియా తదితరులు పాల్గొన్నారు. షేర్ మహమ్మద్‌పేట గ్రామంలో చిన్నారులు కోలాటం నడుమ సుందరయ్య పాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన వెంకటేశ్వర్లు, ఎస్ రామనాథం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం:** మండలంలోని కనుమూరు గ్రామంలో జానపాటి వెంకటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెరుకు వీరారెడ్డి, మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 500 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్‌బాబు, నాయకులు చాట్ల సుధాకర్, సిఐటియు మండల ఉపాధ్యక్షులు వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** సిపిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు సుందరయ్యకు నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి ఆరు పంపుల సెంటర్‌లో సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి యం మహేష్, పట్టణ కమిటీ సభ్యులు ఆలేటి విఠలరావు, వెనిగళ్ల మురళీమోహన్, బేబీసరోజిని తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు:** వీరులపాడు, జుజ్జూరు, అల్లూరు, దొడ్డదేవరపాడు గ్రామాల్లో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జుజ్జూరులో జరిగిన కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు లాల్ అహ్మద్ గౌస్ పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో పార్ధసారథి, చాట్ల రవి, సిపిఐ నాయకులు వాసిరెడ్డి రాధాకృష్ణ, గురజాల అజయ్‌కుమార్, తమ్మిశెట్టి వీరయ్య, పల్లికంటి బాబు, ఆనందరావు స్వామి, సుందర్‌రావు స్వామి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** తిరువూరు సుందరయ్య కాలనీలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మర్సకట్ల ప్రభాకరరావు సుందరయ్య జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శివరామకష్ణ, చెరుకు సత్యనారాయణ, ఆకుల రవి, మాతంగి వెంకయ్య, ఎం.నాగమణి, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మునకుళ్ల గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, నాయకులు మర్సకట్ల ప్రభాకరరావు, తాళ్లూరి ఉదండు తదితరులు పాల్గొన్నారు.


విస్సన్నపేటలో...


జుజ్జూరులో


జగ్గయ్యపేటలో...


కంచికచర్లలో...


నందిగామలో...


పెనుగంచిప్రోలులో


రెడ్డిగూడెంలో...


తిరువూరులో...


పి.నైనవరంలో...

మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటం

సుందరయ్య వర్థంతి సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సుందరయ్య స్ఫూర్తితో మరింత విప్లవకర కమ్యూనిస్టు పార్టీని నిర్మించుకుందామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. అప్పుడే ఫాసిస్టు పాలన సాగిస్తున్న మతోన్మాద బిజెపి నుంచి దేశాన్ని రక్షించుకోగలమని చెప్పారు. పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు దక్షిణ భారత కమ్యూనిస్టు



మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్థంతి సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగింది. తొలుత నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణయ్య మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ అధికారంలోకి వస్తే జరిగే దేశంలో జరిగే ప్రమాదం గురించి, దాన్ని ఎదుర్కొవడానికి కమ్యూనిస్టులు చేయాల్సిన కర్తవ్యాన్ని సుందరయ్య ఎంతో ముందు చూపుతో చెప్పారన్నారు. ఇప్పుడు బిజెపి తొమ్మిదేళ్ల పాలనలో సుందరయ్య చెప్పిందే జరుగుతోందన్నారు. కార్పొరేట్లకు లాభాలే ధ్యేయంగా బిజెపి పనిచేస్తోందన్నారు. రూ.100 లక్షల కోట్లకు పైగా తెచ్చిన అప్పుల్లో అత్యధికంగా కార్పొరేట్లకే దోచిపెట్టిందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరిస్తోందన్నారు. ఈ పాలనలో సామాన్యులపైన పన్నుల భారాలు మోపిందన్నారు. కార్పొరేట్ల లాభాలను పెంచుకునేందుకే కార్మిక చట్టాలను కుదించి కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. వీటన్నిటిని పక్కదారి పట్టించేందుకు ప్రజల మధ్య మత వైషమ్యాలను పెంచి పోషిస్తోందన్నారు. ఈ కాలంలోనే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతీసే విధంగా కీలక వ్యవస్థలను తన గుప్పెట పెట్టుకుందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ప్రజల మధ్య ఐక్యతను సాధించేందుకు పూనుకోవాలన్నారు. పట్టణాలు, పేటల్లో ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల ద్వారా కార్మికులు, కర్షకులను ఐక్యం చేసి వారి సమస్యలపై నిరంతరాయంగా పోరాడుతూ సుందరయ్య నిర్మించిన పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. అప్పుడే మతోన్మాద బిజెపి నుంచి దేశాన్ని రక్షించుకోగలమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.శివనాగరాణి మాట్లాడుతూ సుందరయ్య చిన్నతనంలోనే కులవివక్షకు వ్యతిరేకంగా స్వంతగ్రామంలో కార్యాచరణకు పూనుకున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించి పేదలను ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటాలను నిర్వహించారన్నారు. రాజ్యసభ సభ్యులుగా పార్లమెంట్‌కు సైతం సైకిల్‌పై వెళ్లిన నిరాడంబరుడని, ప్రజల కోసమే జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు :** పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ కంకిపాడు, ఉప్పులూరు, జగన్నాధపురం, గొడవర్రు గ్రామాల్లో జరిగాయి. ఉప్పులూరు గ్రామంలోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. పి. రంగారావు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తాడంకి నరేష్, మండల కమిటీ సభ్యులు వి.శివశంకర్, సిహెచ్ శ్రీహరి, జి.కుమారి, ఎం.చంటిబాబు, విమలీదాసు, జాన్ మోజెస్, జె. రవి శాఖా కార్యదర్శులు ఎం.మురళి, వై.జోజి, నాయకులు సిహెచ్‌వి రెడ్డియ్య, జీవిశాస్త్రి, కె.నాంచారయ్య, టి. దివ్య ప్రశాంతి, రమేష్, ఆంజనేయులు, సత్యం తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** పెనమలూరు మండలం పోరంకి సెంటర్‌లో సిపిఎం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, శాస్త్రి, శ్రీనివాసరావు, పాతాళ లక్ష్మి, వీసం భవాని, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ , ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సుందరయ్యకు నివాళులర్పించారు. యనమనకుదురు వి ఎల్ భవనం వద్ద సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం నాయకులు మస్తాన్, స్వాతపల్లి శ్రీరాములు, పల్లా పాపారావు ఎస్ కే బాబు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం మాట్లాడారు.



యనమలకుదురులో



కంకిపాడు మండలంలో

ఉపాధి పని దినాలను పెంచాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలో ఉపాధి పనులు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. స్థానిక నీలకంఠేశ్వరపురం శుక్రవారం ఉపాధి కూలీల వద్దకు వెళ్లి పని విధానాన్ని పరిశీలించారు. ఉపాధి కూలీల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ



సంవత్సరం ఇంతవరకు అతి తక్కువ పనిదినాలు మాత్రమే నమోదయ్యాయన్నారు. గుడ్లవల్లేరు గ్రామంలో గత సంవత్సరం 1694 మందికి 28,177 పనిదినాలు చూపించారని.సగటున మనిషికి 17 పని దినాలు మాత్రమే పడ్డాయన్నారు.మండలం మొత్తం ఇదే పరిస్థితి ఉందన్నారు. దీనికి పెంజేంద్ర,కురాడ తదితర వకటి రెండు గ్రామాలు మాత్రమే సగటు 30-40 పనిదినాలు దొరికాయన్నారు. మండలంలోని 22 గ్రామాలకు మొత్తం13,143 కార్మలకు గాను2,89,702 పని దినాలు మాత్రమే చూపించారన్నారు.సగటు 23 పని దినాలు మాత్రమే పడ్డాయని విమర్శించారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ఉంగుటూరు : సుందరయ్య 38 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎలుక పాడు గ్రామంలో ఉపాధి హామీ కూలీల కు మజ్జిగ పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర్ వెంకటేశ్వరరావు కుక్క మల్ల ప్రసంగి పొద్దుటూరి యాకోబు దుర్గారావు నిమ్మకూరు రవి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మదర్ హైనీ జయంతోత్సవం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక హైనీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు మదర్ హైనీ 109 వ జయంతిని పురస్కరించుకుని హై స్కూల్ ప్రాంగణంలోని ఆమె సమాధి వద్ద శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), లింగం మోసెస్ ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ బ్రిటిష్ హయాంలో మచిలీపట్నంలోని పేద ప్రజలకు విద్య అందించడానికి మదర్ హైనీ చేసిన కృషి అభినందనీయమన్నారు. పాఠశాలలో చదువుకుని ఎంతో మంది ప్రయోజకులై ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ప్రభుదాస్, కే వీరబాబు, ఎస్ కన్నా జాషువా, టి సునీత, వి సునీత, పూర్వ విద్యార్థులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధి చిన్న కళ్ళేపల్లి ప్రాథమిక పాఠశాలలో చిన్న అవుటుపల్లి కి చెందిన పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల వైద్య బృందం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో చిన్న కళ్లేపల్లి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 154 మందికి పలు రకాల వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో 30 మందికి పైగా వైద్యులు రోగులకు పలు వైద్య సేవలు అందజేశారు. గుండె సంబంధ వ్యాధులకు ఈసీజీ పరీక్షలు జరిపారు ఎముకలు కీళ్ల సంబంధ వ్యాధులకు, చర్మ సంబంధ వ్యాధులకు, నేత్ర సంబంధ వ్యాధులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.

విద్యుత్ షాక్‌తో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండలం పాత నడకుదురులో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో కొక్కిలిగడ్డ వీరబ్రహ్మం విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ సప్లై రావడంతో షాక్‌కు గురై స్తంభం పైనే అతుక్కు పోయాడు. స్థానిక వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలపగా మతదేహాన్ని చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మృతుని కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. విషయం తెలుసుకున్న సీపీఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, సీఐటీయూ మండల కార్యదర్శి మహమ్మద్ ఖాజీముల్లా భౌతిక కాయాన్ని సందర్శించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవటం మనందరి బాధ్యత అని ఘంటసాల పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ - మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ఘంటసాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన రహదారుల వెంబడి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలు, షాపుల యజమానులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ మానవ మనుగడ పర్యావరణంపై ఆధారపడి ఉందని, ప్రతీ ఒక్కరూ పర్యావరణ హితం కోసం ప్లాస్టిక్ వాడరాదని చెప్పారు. చేతి సంచుల వినియోగం చాలని, మొక్కలు నాటి పర్యావరణను పరిరక్షించుకోవాలని తెలిపారు.

వెనిగండ్ల అర్జున్‌రావుకు కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి - గుడివాడ

తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము బాబాయి వెనిగండ్ల అర్జున్‌రావు (ట్రాక్టర్ మెకానిక్) అంతిమయాత్ర శుక్రవారం ఘనంగా ముగిసింది. గుడివాడలో అందరికీ సుపరిచితులైన అర్జున్‌రావు ఈనెల 17న ఉదయం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు, బంధువులు విదేశాల్లో ఉండటంతో ప్రజల సందర్శనార్థం వారి పార్థీవ దేహాన్ని గుడివాడ రాజేంద్రనగర్ లోని వారి స్వగృహంలో బుధవారం సాయంత్రం 4 గంటల వరకు ఉంచారు. అనంతరం మార్చురీకి తరలించారు. అర్జున్‌రావు భౌతికకాయానికి శుక్రవారం అంత్యక్రియలు జరిగాయి. యెర్నేని సీతాదేవి, యలవర్తి శ్రీనివాసరావు, గుత్తా శివరామకృష్ణ (చంటి) చల్లగుళ్ళ, రామశాస్త్రులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ అంతిమయాత్రలో సత్యసాయి, కడియాల గణేష్, జోన్స్, కైలా సుబ్బారావు, ఏసుపాదం తులసిరాణి, బొంబాయి శీను తదితర నాయకులు పాల్గొన్నారు.



వెనిగండ్ల అర్జునరావు



అంతిమయాత్రలో పాల్గొన్న బంధువులు, కుటుంబ సభ్యులు

దోపిడీ కేసును ఛేధించిన కూచిపూడి పోలీసులు

ప్రజాశక్తి - మొవ్వ

సంచలనం కలిగించిన కోసూరు దోపిడీ కేసును కూచిపూడి పోలీసులు ఛేదించారు. మొవ్వ మండలం, కోసూరు గ్రామంలో ఒంటరిగా ఉంటున్న వృద్ధమహిళను గాయపర్చి, బంధించి, బెదిరించి దోపిడి పాల్పడిన ఘటనలో జువైనెల్ (మైనర్ బాలుడు)తో సహా ముద్దాయిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో సంచలనం కల్గించిన ఈ దోపిడి ఉద్దంతంపై శుక్రవారం కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుడివాడ డిఎస్‌పి పి. శ్రీకాంత్ వివరాలను వెల్లడించారు. కోసూరు గ్రామంలో ఒంటరిగా ఉన్న వృద్ధమహిళ ఇంటిలోకి గోడదూకి కిటికీ సువ్వలు పీకేసి ఇంటిలోకి చొరబడిన ఇద్దరు గుర్తు తెలియని నిందితులు ఆమెను బెదిరించి, కొట్టి, తాడుతో కట్టేసి మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతి గాజులు దోపిడీ చేశారన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేశామన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన పామర్రు సిఐ ఎన్.వెంకటనారాయణ, ఎస్ఐ డి సందీప్, కానిస్టేబుల్ పి.శేషుకుమార్, ఎస్. నరసింహారావు, బి. ప్రమోద్, బి. గోపిరాజు, కె. నాగరాజు, కె.ఎన్. శివాజీ, హోమ్‌గార్డ్ కె.వి. సతీష్ కుమార్‌లను అభినందించి రివార్డులను అందించారు. ఈ సమావేశంలో సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ సందీప్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

తోట్లవల్లూరు : అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండే వారి అవసరాలు తీర్చాలని ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి కోరారు. తోట్లవల్లూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. వివిధ శాఖల అధికారులు తాము నిర్వర్తిస్తున్న విధులను గూర్చిన నివేదికను వెల్లడించారు. ఎక్కువ శాతం మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి హాజరు కాకపోవడంతో ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ సభ్యులు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, తహశీల్దార్ కట్టా వెంకట శివయ్య, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ రవికుమార్ పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు పనితీరు బాగోలేదని, వారు తమ పనిని మెరుగుపరుచుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపిపి కోరారు.








బెంజిసర్కిల్ వద్ద



మధురానగర్‌లో...


మొగల్‌రాజపురంలో...






రైల్వే స్టేషన్ వద్ద ఆటో కార్మికుల ప్రదర్శన


22వ డివిజన్‌లో...

వాడవాడలా సుందరయ్య వర్ధంతి

ప్రజాశక్తి-విజయవాడ: పీడిత ప్రజల ప్రియతమ నేత, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సెంట్రల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో శుక్రవారం నిర్వహించారు. సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం, సిఐటియు జెండాలను ఆయా సెంటర్లలో ఆవిష్కరించారు. మజ్జిగ పంపిణీతో పాటు చలివేంద్రాల ఏర్పాటు వంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సుందరయ్య స్ఫూర్తితో మోడీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. మధురానగర్ పప్పుల మిల్లు సెంటర్, అయోధ్యనగర్, దుర్గాపురం, 1వ డివిజన్, గవర్నర్‌పేట, 24వ డివిజన్, సత్యాన్నారాయణపురం, ముత్యాలంపాడు, శ్రీశ్రీభవన్, బీసెంట్‌రోడ్డు, మహంతిమార్కెట్ ఏరియా తదితర ఏరియాల్లో సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు, నాయకులు పి కృష్ణమూర్తి, వై కృష్ణ, వెలగా శ్రీనివాసరావు, ఎస్ సుందరరామరాజు, ఆర్ కోటేశ్వరరావు, షకీల, వై సుబ్బారావు, ఎం బాబూరావు, బి.లక్ష్మణ, ఎం సీతారాములు, కాజ సరోజ, మోహన్‌మురళి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం, పూర్ణానందంపేటలోని మునిసిపల్ వెహికల్ డిపో వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయా సెంటర్లలో కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు బాబూరావు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నాయకులు టి ప్రవీణ్, బి రమణారావు, నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, ధనకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ మెయిన్ గేటు, పార్శిల్ ఆఫీసు సెంటర్, మీసాల రాజేశ్వరరావు బ్రిడ్జీ సమీప పప్పులు మిల్లు సెంటర్ , ప్రభాస్ కళాశాల సెంటర్, రూప్ కళా సెంటర్‌లో షాపు ఎంప్లాయీస్ యూనియన్, మహంతి మార్కెట్ సెంటర్‌లో ముఠా వర్కర్స్ యూనియన్, సింగ్‌నగర్ పైపుల రోడ్డు, వాంబేకాలనీ సెంటర్లలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, గవర్నర్‌పేటలో హోటల్ వర్కర్స్ యూనియన్, ఆలీభేగ్ స్ట్రీట్, అన్నపూర్ణ థియేటర్ సెంటర్స్‌లో ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె దుర్గారావు, ఎంవి సుధాకర్, నాయకులు వై సుబ్బారావు, బి లక్ష్మణ, అప్పలరాజు, ఎం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.


కృష్ణలంక 17, 18, 20, 21, 22 డివిజన్లలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. 21వ డివిజన్‌లో పెద్ద ఎత్తున రెడ్ షర్ట్స్ వాలంటీర్లతో భారీ కవాతు నడిచింది. 75 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు టోపి ధరించి, 25 మంది వాలంటీర్లు జెండాలు చేతబూని, ప్రతిఒక్కరి చేతిలో సుందరయ్య చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ కవాతు సాగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కవాతులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కోరాడ రమణ, తాడి రమణ, వి గోపి, కె.కుమార్, పి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. 22వ డివిజన్‌లోని పార్టీ కార్యాలయం మానుకొండ భవన్ సెంటర్, మలేరియా ఆస్పత్రి సెంటర్, అన్నమ్మతల్లి గుడి సెంటర్, సతీష్‌రోడ్డు సెంటర్ తదితర సెంటర్లలో సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బి చిన్నారావు, కాయల లక్ష్మణ, వాజా శ్రీను, టి కృష్ణ, కాయల కుమారి తదితరులు పాల్గొన్నారు. స్వర్గపురి సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నూతన ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేసుకోగా, సిఐటియు జెండాను నాయకులు బి చిన్నారావు ఆవిష్కరించారు. 17,18 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎన్ హరినారాయణ, టి చంద్రశేఖర్, కందుకూరి వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు. సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాల్లో యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి రూబెన్‌కుమార్, వి గోపి, విజ్జి చిన్నారావు, పి వెంకన్న, సెక్రటరీ రాజు, రాఘవ, డి నూకరాజు, కళ్యాణ్, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు, మహంతిపురం, ఖాదర్ సెంటర్, సిఎస్ఐ చర్చి సెంటర్, సాయిబాబా గుడి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.కమల, గాదె ఆదిలక్ష్మి, ఎం.కొండారెడ్డి, పి.రాజు, జి.సుబ్బారెడ్డి, ఎం.శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు పాల్గొన్నారు. 47వ డివిజన్ కేఎల్ రావు నగర్ ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో పొన్నగంటి దుర్గారావు, ఎస్ అమరేంద్ర పాల్గొన్నారు. 52వ డివిజన్ మల్లికార్జున పేటలో బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది సంపర శ్రీనివాసరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు వి.సాంబశివరావు, ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సితార సెంటర్‌లో జరిగిన జరిగిన కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్షురాలు కుండనాల శేషుమణి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వన్‌టౌన్‌లోని సామారంగ్‌చౌక్, శంకర్ కేఫ్, తారాపేట, భవానీపురంలోని ఐరన్ యార్డ్, గొల్లపూడి కాంప్లెక్స్‌లలో సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. సీతారాములు, ఇ.వి.నారాయణ, యూనియన్ నాయకులు దాసు. చౌదరి, కాశయ్య, రాజయ్య, వీర్రాజు మోహన్, రమణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. 34, 35 డివిజన్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వామాక్షరావు, ఎ.రోశయ్య, హనుమంతరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సిఐటియు విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్ద సుందరయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది. సుందరయ్య చిత్రపటానికి సిఐటియు తూర్పు సిటీ జనరల్ సెక్రటరీ ఎన్.కోటబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగర అధ్యక్షులు వి.బి. రాజు మాట్లాడగా నగర కమిటీ సభ్యులు ఎం.మల్లేశ్వరరావు, డి.రాంబాబు, చంటి వెంకన్న, కె.రాజు, బి.దుర్గారావు, ఆర్.రామకృష్ణ, పి.రవి తదితరులు పొల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. గుణదల గాంధీబొమ్మ సెంటర్‌లో ఆల్ యూనివర్శిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.యస్. కోటేశ్వరరావు, స్థానిక నాయకులు పి.అజయ్‌కుమార్, కె.ఆర్.కె.మూర్తి, ఆంద్ర మాల్యాద్రి, యం.సుబ్బారావు, యం.ఆనంద్, జి.నటరాజు, యం.సత్యప్రసాద్, భాస్కర్, యం.విజయలక్ష్మి పాల్గొన్నారు. గురునానక్‌నగర్ కాలనీలో జరిగిన కార్యక్రమానికి డి.వరప్రసాద్ అధ్యక్షత వహించగా స్థానిక నాయకులు ఎ.వెంకటేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అజయ్‌కుమార్, వి.సురేష్ పాల్గొన్నారు. పటమటలోని భారతీనగర్ వద్ద స్థానికులు డి.బాబూరాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె.ఎన్.వి.వరప్రసాద్, పి.నాగార్జున, సత్యవతి, ఎస్.సి.బోస్, పి.పోతురాజు, వెలగాజోషి తదితరులు పాల్గొన్నారు. 31 డివిజన్‌లో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పతాకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి జి.నాగరాజు, జి.మోతీ, సిఐటియు కార్యదర్శి ఎం.బాబూరావు, రాఘవయ్య, మోహన చారి, రాజోలు, సైదులు, గఫూర్ పాల్గొన్నారు. మధురానగర్ గద్దె బాబురావు వీధిలో సిపిఎం నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు. పసుపుతోట బీవీ నర్సరాజు రోడ్డులో సుందరయ్య చిత్రపటానికి సీనియర్ కార్యకర్త పి.రామకష్ణ, పి.వాసవి, ఎం.పురుషోత్తం పూలమాలలు వేశారు. మొగల్రాజపురంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం తూర్పుసిటీ నాయకులు పి.మురహరిరావు పూలమాలవేసి నివాళులర్పించారు. సుందరయ్యతో తన చిన్నతనంలో సన్నిహితంగా మెలిగిన డాక్టర్ పిన్నమనేని కృష్ణారావు కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం "ఇంటింటా సుందరయ్య" నినాదంలో ఆయన చిత్రపటాలను చేతపట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. వామపక్ష అభిమాని, ప్రజాస్వామ్యవాది పులిబండ్ల శివరామకష్ణ ఆర్థిక సాయంతో మజ్జిగ, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు డి.శ్రీనివాసరావు, సునంద, వామపక్షవాది కుందేరు రంగారావు, మెడికల్ రిప్స్ మాజీ నాయకులు కామినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు. అమ్మ హాల్ వద్ద సుందరయ్య చిత్రపటానికి సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శివర్గ సభ్యులు జి.క్రాంతి కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.




పశ్చిమ నియోజకవర్గంలో పాల్గొన్న సిపిఎం నాయకులు సత్యబాబు, ఆదిలక్ష్మి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు


31వ డివిజన్‌లో...

బిజెపి ప్రమాదాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సుందరయ్య వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గన్నవరం

బిజెపి ప్రమాదాన్ని ప్రజలకు అర్ధమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సిపిఎం గన్నవరం మండల పార్టీ ఆధ్వర్యంలో అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో జరిగిన గన్నవరం డివిజన్ స్థాయి పార్టీ కార్యకర్తలు , నాయకుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్లూరి శ్రీమన్నారాయణ చిత్రపటానికి భీమవరపు సుబ్బారెడ్డి పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రపంచంలో వేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారీ సమాజం పతనం మొదలైందని, మళ్లీ సోషలిస్ట్ వ్యవస్థ బలం పెంచుకుంటోందన్నారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోతోందన్నారు. అదాని, అంబానీలకు దేశ సంపదను ప్రధాని మోదీ దోచి పెడుతున్నాడని మండిపడ్డారు. ఏడేళ్ల కాలంలో వాళ్ళిద్దరూ ప్రపంచ కుబేరుల్లో మూడో స్థానంలోకి వెళ్లారంటే వారి దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వారిద్దరూ చెమటోడ్చి లక్షల కోట్లు రూపాయలు సంపాదించారా? చెప్పాలని ప్రశ్నించారు. కరుడుగట్టిన కపటి ప్రధాని మోదీ అని విమర్శించారు. మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే దేశం తీవ్రమైన ప్రమాదంలో పడిపోతుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపి పెత్తనం సాగుతోందన్నారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మూడు కోతులుగా మారాయని ఎద్దేవా చేశారు. నిజం చెప్పకూడదు, వినకూడదు, చూడకూడదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ వాస్తవాలను ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. బిజెపితో దోస్తీ కట్టిన ఏ రాజకీయ పార్టీ మనుగడ సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వలేదని, పోలవరానికి డబ్బులు ఇవ్వలేదని, ప్యాకేజీ ఇవ్వలేదని ఇవన్నీ బిజెపి చేసిన మోసాలు కాదా వైసిపి, టిడిపి చెప్పాలన్నారు. ప్రశ్నించకపోతే వారే నష్టపోతారని హెచ్చరించారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా వ్యక్తులపై కాకుండా విధానాలపై పోరాటం చేయాలన్నారు. వర్గ పోరాటాలతోని సమాజంలో మార్పు వస్తుందని సుందరయ్య విశ్వసించి జీవితమంతా వర్గ పోరాటాల వైపు నడిచిన మహా నేతగా జనం గుండెల్లో నిలిచారని చెప్పారు. ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టీవీ లక్ష్మణస్వామి, మల్లంపల్లి ఆంజనేయులు, గన్నవరం డివిజన్ నాయకులు బేతా శ్రీనివాసరావు, అజ్మీర వెంకటేశ్వరరావు, మల్లంపల్లి జయమ్మ, అనుమోలు వెంకటేశ్వరరావు,ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు పాల్గొన్నారు.

గన్నవరంలో చలివేంద్రం ప్రారంభం

గన్నవరంలో రెడ్ వాలంటీర్స్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. మొదటి రోజున అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి కృష్ణారావు మజ్జిగ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వి.శ్రీనివాసరావు

పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

పీడిత ప్రజల విముక్తికోసం నిరంతరం పాటుపడిన ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని పలువురు వక్తలు కొనియాడారు. మొవ్వ: మొవ్వ మండలంలోని నరసన్నపాలెం గ్రామంలోని నరసన్న చెరువులో మట్టిపనులు చేస్తున్న కూలీల వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రఘు మాట్లాడారు. సిపిఎం, సిఐటియు మండల కమిటీలు ఏర్పాటు చేసిన మజ్జిగను ఉపాధి కార్మికులకు పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాషరావు, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు మాట్లాడారు. సిఐటియు మండల నాయకులు కాకి రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, మేట్లు కె. రామలక్ష్మి, జి. విజయలలిత, సి. హెచ్.వెంకటేశ్వరమ్మ, జి. వెంకటరమణ, వాణి, కె. అరుణ, ఎస్.రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ పి.సురేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **గుడివాడ :** దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం నాయకులు యు వి రామరాజు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా గుడివాడ నియోజకవర్గం స్థాయి పార్టీ సభ్యుల సమావేశం తమ్మిశెట్టి లక్ష్మణరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, నీలం మురళీకృష్ణారెడ్డి, బివి శ్రీనివాసరావు, సిహెచ్ శివ, ఆర్ కొండ, బి అరుణ, పి రజిని, పి వీరమ్మ, ఆదిలక్ష్మి, హఫీజా, అంకెం వెంకట్రావు, నాయకులు గోపాలకష్ణ, సురేష్ బాబు, దానయ్య, ఎండి షౌకతున్నీసా తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** కుల వివక్షతకు వ్యతిరేకంగా చిన్నతనం నుంచే పోరాటం చేసిన కమ్యూనిస్టు పార్టీ మార్గదర్శి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అన్నారు. సుందరయ్య 38వ వర్ధంతి సభ పెనమలూరు నియోజకవర్గ పార్టీ సభ్యుల విస్తృత సమావేశం ఉయ్యూరులోని నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా నాయకులు రంగారావు అధ్యక్షత వహించారు. పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండల కార్యదర్శులు త్రిమూర్తులు, నరేష్, రాజేష్ పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఖాసీం తదితరులు పాల్గొన్నారు. తాడిగడప కార్మిక నగర్‌ల సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎర్నేని వెంకట్రావు, ఏ. సూర్యవతి, అన్ని బి, తేజ తదితరులు పాల్గొన్నారు. బంటుమిల్లి : సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సభ్యులు వంగల రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని పోరాడాలని గుర్తుచేశారు. ఐద్వ కార్యదర్శి వి.జ్యోతి, మత్స్య కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, పెడన సిపిఎం టౌన్ సభ్యులు పంచల నరసింహారావు, ముల్లపర్రు పంచాయతీ ప్రెసిడెంట్ బొడ్డు మంగమ్మ సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరావు లంకదాసుల అజయ్ గోష్ బొడ్డు నాగరాజు, పొదలి వెంకన్న, నాగిశెట్టి కృష్ణ, మాజేటి పద్మ, లంకదాసుల సుజాత, గంధం వెంకన్న, శేఖర్ రాఘవ, ఆంజనేయులు, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.జానకిరామపురం గ్రామంలో సిపిఎం కార్యదర్శి మాజేటి.పద్మ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు నాగిశెట్టి కృష్ణ, గౌరిశెట్టి నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యురాలు ధనశ్రీ, శాఖ సభ్యులు చిరంజీవి, పోసిన మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** సమ సమాజం కోసం పాటుపడిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి మాట్లాడారు. స్థూపంపై కామ్రేడ్ తమ్మిశెట్టి లక్ష్మణరావు జెండా ఆవిష్కరణ చేశారు. సుందరయ్య ఫోటో కి డాక్టర్ శాంతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శివ, ఆర్ కొండ, బి అరుణ, పి రజిని, పి వీరమ్మ, ఆదిలక్ష్మి, హఫీజా, అంకెం వెంకట్రావు, నాయకులు సురేష్ బాబు, సత్యేంద్ర, దానయ్య, ఎండి షౌకతున్నీసా తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** సుందరయ్య ఆశలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం కమ్యూనిస్టులకు ఉందని రాష్ట్ర నాయకులు మాగంటి హరిబాబు ఉద్బోధించారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో శుక్రవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లోని ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కషి చేయాలన్నారు. సభకు బండి ఆదిశేషు అధ్యక్షత వహించారు. చల్లపల్లి, ఘంటసాల మండలాల పార్టీ కార్యదర్శులు యద్దనపూడి మధు, మేడంకి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు సుందరయ్య సేవలను వివరించారు. తొలుతగా కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభా ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు ఆహుతులను ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో చల్లపల్లి, మోపిదేవి సిఐటియు మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, మహమ్మద్ కరీముల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.మొవ్వ: ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పనిచేయడమే సుందరయ్యకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల సర్వ సభ్య సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శివనాగేంద్రం అధ్యక్షతన జరిగింది జిల్లా నాయకులు శీలం నారాయణరావు స్వాగతం పలికారు. పాడుపడాలని ఆర్.రఘు పిలుపునిచ్చారు. శీలం ప్రకాశరావు వందన సమర్పణచేశారు. ఈ సమావేశంలో పామర్రు, తోట్లవల్లూరు, మొవ్వ, పమిడి ముక్కల, పెదపారుపూడి మండలాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



బంటుమిల్లిలో మాట్లాడుతున్న వై.నరసింహారావు



చల్లపల్లిలో మాట్లాడుతున్న మాగంటి హరిబాబు



మొవ్వ మండలంలో మాట్లాడుతున్న ఆర్.రఘు



గుడివాడబలో నివాళులర్పిస్తున్న యువి రామరాజు తదితరులు



గుడివాడలో నివాళులర్పిస్తున్న నాయకులు

బాలుడిని గేటుకు కట్టి కొట్టిన ఘటనలో ఆరుగురిపై కేసు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండలంలోని రామవరప్పాడులో ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఓ బాలుడిని గేటుకు కట్టి కొట్టిన ఘటనలో పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. గేటెడ్ కమ్యూనిటీలో పాలుపోసేందుకు వచ్చిన ఓ బాలుడు ఆ కమ్యూనిటీ ఆవరణలోని సిమ్మింగ్ పూల్‌లో స్నానం చేసినందుకుగాను గేటుకు కటి కొట్టినట్లు కేసు నమోదైంది. ఈ ఘటన అనంతరం భయంతో పారిపోయిన బాలుడిని శుక్రవారం పటమట పోలీసులు విజయవాడ రైల్వేస్టేషన్లో గుర్తించి తీసుకువచ్చారు. ఈ కేసులో గేటెడ్ కమ్యూనిటీ యజమాని అయిన పెనుమత్స శ్రీనివాసరాజు, అబ్దుల్లా, అనందకుమార్, కౌశిక్, దుర్గా ప్రసాద్, శివ శంకర్‌లపై కేసు నమోదు చేసినట్లు పటమట సిఐ కాశీవిశ్వేశ్వరరావు తెలిపారు.

ఓడరేవు నిర్మాణంతో కష్ణాజిల్లా రూపురేఖలు మారిపోతాయి : మంత్రి జోగి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ఓడరేవు నిర్మాణంతో కష్ణాజిల్లా రూపురేఖలు మారిపోతున్నాయని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం ఉదయం మంత్రి జోగి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా పోలీసు అధికారి పి.జాషువా, మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని), పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్ ఈనెల 22న ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సందర్శించారు. తొలుత కలెక్టరేట్లో సమావేశం అనంతరం మచిలీపట్నం ఓడరేవు నిర్మాణ ప్రాంతమైన తపసిపూడికి చేరుకొని అక్కడ నిర్మించిన హెలీపాడ్, సముద్రుని పూజ కోసం ఏర్పాటుచేసిన ర్యాంపు, పైలాన్ తదితర ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు నగరంలోని ఈత కొలను వద్ద గల స్కౌట్స్ గైడ్స్ మైదానంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. తదుపరి మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.



బాబాల మోసాలను బైటపెట్టే శాస్త్ర విజ్ఞానమే ఇంద్రజాలం

శిక్షణ శిబిరం ముగింపులో ప్రముఖులు

అలరించిన చిన్నారుల మేజిక్ ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, మూఢ భావాలు, నమ్మకాలను అడ్డుపెట్టుకుని స్వాములు చేసే మోసాలను బైటపెట్టే శాస్త్రవిజ్ఞానమే ఇంద్రజాలమని పలువురు ప్రముఖులు అన్నారు. అమరావతి బాలోత్సవం, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో వేసవి శిబిరంలో భాగంగా నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 5 నుండి 15 రోజులపాటు మ్యాజిక్‌లో శిక్షణ ఇచ్చారు. ప్రముఖ మెజీషియన్ క్రాంతికార్ పర్యవేక్షణలో దాదాపు 72 మంది బాలబాలికలు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన 72మంది బాలబాలికలు గురువారం రాత్రి ఎంబివికెలోని చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో గంటపాటు ప్రదర్శించిన ఇంద్రజాలం అందరినీ అలరించింది. ఈ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వాసవ్య మహిళామండలి కార్యదర్శి జి.రష్మా, అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, తాడేపల్లి మంగళగిరి బాలోత్సవం ఉపాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కాగిత కష్ణ చంద్, తాడేపల్లి మంగళగిరి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, అమరావతి బాలోత్సవం బాధ్యులు యు.వి.రామరాజు, ఆఫీసు కార్యదర్శి ఐజాక్ న్యూటన్ తదితరులు పాల్గొన్నారు. 15 రోజులపాటు ఇంద్రజాలాన్ని నేర్చుకొని అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన 72 మంది బాల మెజీషియన్లకు అతిధులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ మేజిక్ శిక్షణను పర్యవేక్షించిన క్రాంతికార్ శిష్యులు ఆదినారాయణ, రోషిణికాంత్, పిచ్చయ్య, పరుశురామ్‌లను సభ అభినందనలు తెలిపింది.



CHANGE OF NAME

I, TAMMINA BULLAIAH (Old Name) Resident of D.No. 9-70-11, Pothina Papaiah Street, Near Fish Market, Kothapeta, Vijayawada, NTR District, AP-520001 . My Name has been changed to **TAMMINA BULLAIAH BABU** Hereafter my name is known as **TAMMINA BULLAIAH BABU.**

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
MVOP 142/2022

Between:
గుమ్మడి నాగేశ్వరరావు వగైరా ...పిటీషనర్లు
మరియు
సతీష్‌కుమార్ వగైరా ...రెస్పాండెంట్స్
To
1వ ప్రతివాది : సతీష్‌కుమార్ S/o రమాధర్, R/o ఫాతుహ్‌పూర్, ఉపర్‌హర్ నగర్, అత్రమ్‌పూర్ ఉరఫ్ నవాబ్‌గంజ్, ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటిసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటిసు జారీ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.23.6.2023వ తేదీన వాయిదా వేసి, సదరు వాయిదా రోజు ఉదయం గం.10.30.ని.లకు మీరు స్వయంగా కాని,మీ న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా కోర్టు వారు తీర్మానించెదురని తెలియజేయటమైనది.

(By Court Order)

వాయిదా తేదీ : 23-6-2023.

కొణకంచి శ్రీనివాసరావు, బి.కాం.,ఎల్ఎల్‌బి.
పిటిషనర్ తరపు న్యాయవాది,నందిగామ

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP 22/2023

Between :
అన్నబత్తుల మహేశ్వరి...పిటిషనర్
మరియు
1.అన్నబత్తుల సత్యనారాయణమ్మ
2.అన్నబత్తుల హరి ప్రసాద్
3.కొమ్మినేని వీరభద్రరరావు.. రెస్పాండెంట్స్

పై నెంబరు GWOP 22/2023 పిటిషనర్ తాలుక ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిని మైనరు తరుపున అమ్మి వారి తదుపరి చదువుల నిమిత్తం ఖర్చు చేయుటకు అమ్ముకొనుటకు శ్రీ నందిగామ కృష్ణాజిల్లా 16వ అదనపు జిల్లా జడ్జి వారికోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు దాఖల ఆస్థిని అమ్ముటకు ఎవరికైన ఏ విధమైన అభ్యంతరము ఉన్నచో వారు ది. 24-5-2023వ తేదీ ఉదయం గం.10.30.ని.లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు కాని మీ తరుపున న్యాయవాది కాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

షెడ్యూలు ఆస్థి : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామం పంచాయతీ లిమిట్స్‌లో సర్వే నెం.85/ID లో య.3-51 సెంట్లు నందిగామ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి.
హద్దులు : తూర్పు : అన్నబత్తుల హరిప్రసాద్ భూమి
దక్షిణం : డొంక పడమర : గద్దె సుబ్బారావు భూమి
ఉత్తరం : వాగు
వాయిదా తేదీ : 24-5-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

దర్శి అర్జున,
న్యాయవాది, నందిగామ.

ప్రకటన

మా తండ్రిగారైన జిర్రా బలరామిరెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణము, నాగవరప్పాడు గ్రామములో ఆర్.యస్.నెం. 80/5-G నందు య.0.42 ట్లు భూమి కలదు. సదరు భూమిని మెరుగుమాల శోభన్‌బాబు గారి ద్వారా ప్లాట్లుగా విభజించి అమ్మకం చేయగా ప్లాట్‌నెం. 51 నందు 100 చ.గ.ల స్థలము మా తండ్రిగారు వారి వద్దే ఉంచుకొని యున్నారు. మా తండ్రిగారు ది. 15-08-2022వ తేదీన స్వర్గస్తులైనారు. వారి తదనంతరం వారి వారసులమైన మేము ముగ్గురము హక్కుదారులు అయివున్నాము. సదరు 51 నెంబరులో గల 100 చ.గ.లు ప్లాట్‌ను మా తండ్రిగారు జీవించియుండగా ఎవ్వరికీ అమ్మియుండలేదు. మరియు అన్యాక్రాంతము చేసియుండలేదు. కావున మాకు తెలియకుండా ఎవరైనా సదరు 51వ నెంబరులో గల 100 చ.గ.ల ప్లాట్‌ను అమ్మదలిచినా, కొనదలచినా మేము తీసుకునే చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

రీ.సర్వే నెం. 80/5-G లోని ప్లాట్ నెం.51లో 100 చ.గ.ల స్థలమునకు హద్దులు :
తూర్పు : రోడ్డు
దక్షిణం : ప్లాట్ నెం. 50 వికృతి అశోక్
ఉత్తరం : శేగు వెంకటలక్ష్మీకుమారి
పడమర : ప్లాట్ నెం. 36 అద్దంకి హేమలత
ఈ హద్దుల మధ్య గల ప్లాట్ నెం. 51లో గల 100 చ.గ.ల ఖాళీ నివేశన స్తలము.

ఇట్లు
జిర్రా భూలక్ష్మి
జిర్రా ధనలక్ష్మీ, అడ్వకేట్
జిర్రా టీనురెడ్డి (దత్తపుత్రుడు), అడ్వకేట్
ఫోన్ : 9550871072, 9573621072.

ప్రకటన

కృష్ణాజిల్లా, విజయవాడ, వించిపేట, గొల్లపాలెం గట్టు డోర్ నెం. 6-13/1-53 కాపురస్తులయిన లేటు షేక్ మీరా సాహెబ్ గారి కుమారుడు, షేక్ కాలేషా గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి షేక్ మీరా సాహెబ్‌గారి తదనంతరం వారి కుమారులయిన షేక్ కాలేషా మరియు లేటు కరీముల్లాలు వారి వారసులై ముస్లిం లా ప్రకారం జాయింట్ హక్కులతో అనుభవించుచూ ఎస్‌కె. కరీముల్లా గారు ది. 10-12-2017వ తేదీన కాలం చెల్లించియున్నారు. సదరు జాయింట్ ఆస్తిని పార్టీషన్ కోరుతూ మా క్లయింట్ విజయవాడ, 1వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో ఓ.యస్.నెం. 2/2023 దావాలో ప్రతివాదులైన షేక్ రఫీ, షేక్ యూసిఫ్, షేక్ రోషన్, షేక్ అమీనాబీ, మరియు ఇల్లిపిల్లి యుగంధర్‌లపై దాఖలు చేసియున్నారు. సదరు వ్యాజ్యము పెండింగ్‌లో వుండియున్నది. ఇట్టి స్థితిలో మా క్లయింట్ పరోక్షములో ఎవరైనను క్రయ, విక్రయ, తనఖా మరియు ఇతర లావాదేవీలు జరిపిన యెడల చెల్లనేరవనియు, ఎవరైనను సదరు జాయింట్ ఆస్తిపై ఏ విధమైన లావాదేవీలు జరిపిన యెడల నా క్లయింటును బైండు చేయజాలవు. చట్టరీత్యా తీసుకొను చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు:- ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ, వించి,పేట డోర్‌నెం. 6-13/1-53, రెవెన్యూ వార్డు నెం.4, బ్లాక్ నెం.1, ఓల్డ్ ఎస్సెస్‌మెంట్ నెం. 4227, న్యూ ఎస్సెస్‌మెంట్ నెం. 43935 రులో 206.6 చ॥గ॥ల స్థలములో నిర్మించిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుగా గల బిల్డింగ్‌కు హద్దులు :
తూర్పు : జాయింట్ దారి,
దక్షిణం : మున్సిపల్ రోడ్డు,
పడమర : షేక్ పీరాబీగారి ఆస్తి
ఉత్తరం : యు.లక్ష్మమ్మ గారి ఆస్తి

అబ్దుల్ మతీన్, సెల్ : 9392972959
ఎం.డి.ఖలీలుల్లా, సెల్ : 9440174246
అడ్వకేట్స్,
ఎస్ఎఫ్-3, సెకండ్‌ఫ్లోర్, కీర్తి అపార్ట్‌మెంట్స్,
పిచ్చయ్యవీధి, లబ్బీపేట, విజయవాడ-10.

మొదటి పేజీ తరువాయి

బందరులో మళ్లీ పోర్టు సందడి

చేయాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.3,940 కోట్లు రుణంగా మంజూరు చేస్తోంది. మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సి ఉంటుంది. పర్యావరణ అనుమతులు లభించడం, నిధులు పూర్తి స్థాయిలో సమకూరడంతో ఈసారి పోర్టు నిర్మాణం వేగంగా సాగుతుందని అధికార పార్టీ నాయకులు చెబుతున్నారు. మొదటిదశ పనులు పూర్తయితే సంవత్సరానికి 26.12 మిలియన్ టన్నుల సరుకు ఈ ఓడరేవు నుంచి రవాణా అవుతుందని అంచనా.

నిన్న..నేడు

2008 ఏప్రిల్ 23న తొలుత పోర్టు పనులకు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే కొద్ది రోజులకే కాంట్రాక్టు సంస్థ మైటాస్ దివాళా తీసింది. తర్వాత ఈ పోర్టు పనులను నవయుగ సంస్థకు అప్పగించారు. 2014 ఫిబ్రవరి 7వ తేదీన పైలాన్ ఆవిష్కరించి మరోసారి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోర్టు పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఓటమి పాలైంది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నవయుగా సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. తాజాగా ఈనెల 22వ తేదీన మరోసారి పైలాన్ ఆవిష్కరించి సిఎం జగన్ పనులు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సిఎంకు ఘన స్వాగతం పలికేందుకు వైసిపి నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆర్‌బిఐ నిర్ణయంపై కలకలం

వేస్తున్నారు. 2016 నవంబరు 8న పాత పెద్ద నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ఘనంగా ప్రకటించినా దీని వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సామాన్యులు బ్యాంకుల ఎదుట క్యూలైన్లలో నిలబడి కష్టాలు పడ్డారు. ఆ తర్వాత బ్యాంకులు, ఎటిఎంల వద్ద గంటల తరబడి నిలబడి అనేక మంది ప్రాణాలు కూడా కోల్పోయారు. దొంగ నోట్లను వెలికితీసేందుకు, ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు నోట్ల రద్దు ఎంతో దోహదం చేస్తుందని ప్రకటించినా ఎటువంటి ఫలితం రాలేదు. ప్రజలు మాత్రం తీవ్ర అవస్థలకు గురయ్యారు. రూ.500, రూ.1000 నోట్ల రద్దు తరువాత రూ.2 వేల నోట్లను ఆర్‌బిఐ 2016 నవంబరు 10వ తేదీ నుంచి సర్క్యులేషన్లోకి తీసుకొచ్చింది. గత ఏడాదిన్నరగా వీటి సర్క్యులేషన్‌ను కూడా ఆర్‌బిఐ తగ్గించింది. తాజాగా రూ.2 వేల నోట్ల రద్దుతో ప్రజలు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడనున్నాయి.

రాజధానిలో 51 వేల ఇళ్ల నిర్మాణం!

ఇంటికి రూ.1.80 లక్షలు కేటాయించి నిర్మించేలా చర్యలు చేపట్టాలని, మరో 4 వేల మందికి రాష్ట్ర ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని యోచిస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు కట్టుకోగలిగే వారి కోసం స్థలాలు కేటాయించి, మిగతా వాటిలో తామే ఇళ్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం సహకరించాలని కేంద్రాన్ని కోరింది. ఇళ్ల నిర్మాణంలో అధునాత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చినప్పుడే మంజూరు పత్రాలూ ఇవ్వాలని నిర్ణయించింది. ఇళ్ల స్థలాల్లో మౌలిక సదుపాయలు, లేఅవుట్ల అభివద్ధికి రూ.50 కోట్లు కేటాయించిన సిఆర్‌డిఎ... ఇప్పటికే లేఅవుట్ల అభివద్ధికి రూ.20 కోట్లు ఖర్చు చేసింది. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పేదలకు ఇళ్ల స్థలాలను బోరుపాలెం, పిచ్చుకలపాలెం, అనంతరం, నెక్కల్లు, కురగల్లు, నిడమర్రు, మందడం, కష్ణాయపాలెం, నవులూరు, నిడమర్రు, ఐనవోలు, గ్రామాల్లో లే అవుట్ల ఏర్పాటు వేగంగా జరుగుతోంది. రాజధాని రైతులు ఇప్పటికే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినా స్థలాలు ఇవ్వకుండా స్టేఉత్తర్వులు రాలేదు. దీంతో రైతులు కొంత నిరాశకు గురయ్యారు. కోర్టు నుంచి ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం వేగంగా అ డ ు గ ు ల ు వేస్తోంది. ఇప్పటికే సిఆర్ డిఎ, మున్సిపల్ పరిపాలన శాఖ ఉన్నతాధికారులు, గుంటూరు కలెక్టర్, ఇతర అధికారులు లే అవుట్ల ఏర్పాటును పర్యవేక్షిస్తున్నారు. మున్సిపల్ శాఖ మం త్రి ఆది మూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, రాజధాని గ్రామాలను సందర్శించి పట్టాల పంపిణీకి సంబం ధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ప్రచురణార్థం

మహారాజశ్రీ నూజివీడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
ఓ.ఎస్.నెం. 233/2020

బిట్వీన్:
పాపినేని శ్రీనివాసరావు ***...వాది***
మరియు
టు: చిరుమామిళ్ళ అజయ్ కుమార్, తండ్రి: (లేటు) వెంకట ప్రసాద్, హిందు, వయస్సు 47 సం॥లు, వ్యాపారం, అనంతవరం గ్రామం, మైలవరం మండలం. ***...ప్రతివాది***

పై పేర్కొనిన ప్రతివాది యొక్క హాజరు నిమిత్తం **ది.16-06-2023వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు.** కావున సదరు తేదీన, పై ప్రతివాది స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు అయ్యి తన అభ్యంతరములను తెలుపుకొనవలెను. లేనిచో పై ప్రతివాది యొక్క పరోక్షమునందు పై నెంబరు దావా తీర్మానించబడును.

వాయిదా తేది : 16-06-2023

బసవరాజు రామకృష్ణ
నూజివీడు, వాది యొక్క న్యాయవాది
18-5-23. నూజివీడు. సెల్: 93927 33847

ఎన్నికల ప్రకటన

ది బి.యస్.ఎన్.ఎల్ ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్,

రిజిస్టర్ నెం. ఎ.ఎమ్.సి/కె.ఎన్.ఎ/డి.సి.ఓ/99/3, విజయవాడ, యొక్క పాలక మండలి నుండి జూన్-2023న పదవీ విరమణ కావించు రెండు డైరెక్టర్ల స్థానములకు (అనగా 4 మరియు 7 నియోజకవర్గములు) తిరిగి ఇద్దరు డైరెక్టర్ల స్థానములకు ఎన్నికలు నిర్వహించుటకు ఎన్నికల ప్రకటన జారీ చేయడమైనది.

ఎన్నికలు నిర్వహించు నియోజక వర్గములు: 2 (4 మరియు 7 నియోజక వర్గములు)

ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ	: 01-06-2023 ఉ॥గం. 10.00ల నుండి మ॥గం.2.00ల వరకు
నామినేషన్ల పరిశీలన	: 02-06-2023 ఉ॥గం. 10.00ల నుండి
నామినేషన్ల ఉపసంహరణ	: 03-06-2023 మ॥ గం.3.00ల వరకు
పోటీ ఉన్నచో ఎన్నికల నిర్వహణ	: 09-06-2023 ఉ॥గం.10.00నుండి మ॥గం.2.00ల వరకు
ఓట్ల లెక్కింపు	: 09-06-2023 మ॥ గం. 03.00ల నుండి
ఎన్నికల ఫలితముల ప్రకటన	: 09-06-2023న ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే.
ఆఫీసు బేరర్ల ఎన్నిక: పోటీ వున్నచో	: 10-06-2023న ఉ॥గం.10.00ల నుండి
ఆఫీసు బేరర్ల ఎన్నిక: పోటీ లేనిచో	: 04-06-2023న ఉ॥ గం. 10.00ల నుండి.

మిగిలిన వివరములు సంఘ కార్యాలయము నుండి పొందవచ్చును.

విజయవాడ
తేది: 19-05-2023

సం/- ఎమ్. శ్రీనివాసరావు
ప్రధాన ఎన్నికల అధికారి
ది బి.యస్.ఎన్.ఎల్. ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్
విజయవాడ.

21న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్(గన్నవరం)

టిడిపి కృష్ణాజిల్లా స్థాయిలో ఆదివారం సాయంత్రం ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ సభను జయప్రదం చేయాలని హనుమాన్‌జంక్షన్‌లోని బాపులపాడు మండల టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు అధ్యక్షత ముఖ్యమైన నాయకులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమావేశమై చర్చించారు. టిడిపి సీనియర్ నాయకుడు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1983 ప్రాంతంలో ఎన్టీఆర్ వ్యవసాయ పంపు సెట్లకు హార్స్ పవర్‌కు రూ.50 విధానం ప్రవేశపెట్టడంతో ఈ ప్రాంతంలోని రైతులు కొత్తగా సబ్మెర్సిబుల్ గొట్టపు బావులను ఏర్పాటు చేసుకుని వరి, చెరకు, కూరగాయలు, ప్రస్తుతం పామాయిల్ పంట పండిస్తూ ఆర్థిక స్వావలంభన సాధించారన్నారు. వైసిపి ప్రభుత్వం ఉచిత విద్యుత్ తొలగించి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉరితాడులు బిగిస్తోందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి పుట్టా సురేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మజ్జిగ నాగరాజు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాదాల శ్రీనివాసరావు, కొండపల్లి వెంకటేశ్వరరావు, ఎలమంచిలి శ్రీరామచంద్రమూర్తి గుమ్మడి శేషగిరిరావు, అట్లూరి సుబ్బారావు, చెన్నుబోయిన నాగరాజు, చేగొండి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

టిడిపి పాదయాత్ర


ప్రజాశక్తి-చల్లపల్లి

టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో ఓ శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన పార్టీ ముఖ్యులతో సమావేశమై మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్ర 100 రోజుల సందర్భంగా చల్లపల్లిలో నిర్వహించిన పాదయాత్ర ఊహించినదానికంటే ఎంతో ఘన విజయవంతమైందన్నారు. ఈ నెల 28వ తేదీ ఎన్టీఆర్ శత జయంతి గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, రాజులపాటి అంకమ్మ, మట్టా కోమలి, షేక్ నభీ ఘోరి, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్ కుమార్, పరుచూరి కమలాకరరావు,రావెళ్ల విజయ్, పరిసే మౌళి, కనకమేడల వాసు, బి.కనకదుర్గ, బొర్రా అగ్గిరాముడు, తుమ్మలగుంట గోపాలకృష్ణ, కమ్మిలి పెదబాబు, కొల్లి రమేష్, చంద్ర పిచ్చియ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న టీడీపీ రైతు నాయకులు పరుచూరి కమలాకరరావును మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్‌లు పరామర్శించారు.

బాల భాస్కరరావును ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి జమిందారీ వ్యతిరేక భూపోరాటాల్లో ప్రముఖ పాత్రపోషించి వెన్ను చూపని వీరునిగా, ప్రాణాలను సైతం లెక్కచేయని ధీరుడు కీర్తిశేషులు మాలెంపాటి బాల భాస్కరరావు పోరాటస్ఫూర్తి నేటి తరానికి ఎంతో అవసరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి కోరారు. కృష్ణానది లంక భూముల భూపోరాటయోధుడు మాలెంపాటి బాలభాస్కరరావు శతజయంతి ఉత్సవ సభ స్థానిక చండ్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో గురువారం సాయంత్రం జరిగింది. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ బాల భాస్కరరావు పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని కేంద్ర ప్రభుత్వ రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. చల్లపల్లి ప్రాంతం ఉద్యమ చరిత్రను లిఖించిందనీ, తెలంగాణ సాయుధ పోరాటానికి ఈ ప్రాంతవాసులు ఎంతో సహకారం. అందించారన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ కష్టజీవుల కోసం చివరి వరకు పోరాడిన మహనీయుడు బాల భాస్కర రావు అని శ్లాఘించారు. స్లాగించారు. ఉద్దేశ్య పూర్వకంగానే ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు అధ్యక్షతన వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశరరావు, సహాయ కార్యదర్శి టి.తాతయ్య, మహిళా సమాఖ్య సీనియర్ నేత దేవభక్తుని నిర్మల, బ్యాంకు డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు మాట్లాడారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.పిచ్చియ్య, మలిపెద్ది రాజా, శేషులు ఆలపించిన విప్లవ గేయాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.



మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు మండుతున్న వేసవిలో ఉపాధి కూలీలు వడ దెబ్బకు గురికాకుండా కాపాడేందుకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆరోగ్య కార్యకర్త కె.సృజన తెలిపారు. వెలివోలులో శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

500 మందికి మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ తెలిపారు. ప్రధాన సెంటర్లో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రంలో 500 మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. పదో తరగతిలో 596 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకును సాధించిన పచ్చిగోళ్ళ నాగ సాయి నవ్యశ్రీకి రూ.2016 నగదును అందించినట్లు తెలిపారు. నిరుపేద వీధివ్యాపారికి పెద్ద గొడుగును అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చిట్టూరి కామేశ్వరి, కోశాధికారిని కె.మల్లీశ్వరి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



మజ్జిగను పంపిణీచేస్తున్న ప్రతినిధులు

మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి

ఎన్టీఆర్ ట్రస్ట్ , మేకా సాయి తరుణ్ మెమోరియల్ ట్రస్ట్ విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌వైఎస్‌పి జూనియర్ కళాశాలలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మేకా సాయి తరుణ్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. షుగర్, బీపీ, గ్యాస్, ఎముకలకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటంతో పాటు ఇసిజి, 2డి, ఎకో పరీక్షలు కూడా చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, వీటితోపాటు నేత్ర, ఇఎన్‌టి పరీక్షలు కూడా నిర్వహించి సంబంధిత వ్యాధులకు కూడా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వారు తెలిపారు.

మండలి వెంకట్రామ్ పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామానికి చెందిన పలువురు కుటుంబ సభ్యులను శుక్రవారం తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విశ్వంశెట్టి సుబ్బారావు ని ప్రమర్శించి వారి కుమారులు మాణిక్యాలరావు, ఆంజనేయులు ను సుబ్బారావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మతి చెందిన జరుగు వెంకాయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వెంకాయమ్మ మతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూరాకుల శివయ్య, కూరాకుల ప్రసాద్ అప్పికట్ల సుబ్రహ్మణ్యం, అప్పి కట్ల కష్ణబాబు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గుడివాడ : ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, ప్రజల్లో మార్పు తీసుకొచ్చేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని గుడివాడ డిఎస్‌పి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ విలేకర్లతో మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ ద్వారా తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లుగా గుర్తించామన్నారు. సంబంధిత సర్కిల్ పోలీస్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సంప్రదించి ప్రజల్లో అవగాహన కల్పించి, మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కంట్రోల్ రూమ్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న సిబ్బంది సమస్యలు కూడా గుర్తించి వాటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ అవగాహన కలిగి ఉండి, సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. అనంతరం బాటసారులకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని డిఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ సిఐ తులసీదర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక నిపుణుల సేవలు ఎంతో అవసరం



ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు,యువతను చెడు మార్గాల నుండి మళ్లించి వారి భవిష్యత్తును చక్క దిద్దేందుకు మానసిక వైద్యులు ముందుకు రావాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన 'తెలుగు సినిమాలలో మనసు పాటలు - విశ్లేషణ' కార్యక్రమం శుక్రవారం నగరంలోని ఓ హెూటల్‌లో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రసుతతనం యువతలో డ్రగ్స్, మద్యపానం, క్రికెట్ బెట్టింగ్, అపరిపక్వ ప్రేమ వ్యవహారాలు, ఆత్మహత్యలు, గతం కంటే చాలా అధికంగా జరుగుతుండటం బాధాకారమన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి తరపున మంచి విద్యతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి లైఫ్ స్కిల్స్ శిక్షణకు ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. వీటికి తోడు మన రాష్ట్రంలో సైకియాట్రిస్టులు కూడా తమ వంతుగా ముందుకు వస్తే వారితో కలసి యువతకు సంబంధించి కొన్ని మంచి శిక్షణా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగు సినిమాలలో వచ్చిన మసు పాటల గురించి వాటిలోని నేపథ్యం, వాటిలోని అంతరార్ధం గురించి ఆడియో విజువల్ ద్వారా మానసిక విశ్లేషణ అందించారు. ఆత్రేయ, శ్రీ శ్రీ, సిరివెన్నెల లాంటి సినీ గేయ కవులు రచించిన ఎన్నో పాటలను ఆయన ఈసందర్భంగా సభికులకు సోదాహరణంగా వివరించారు.మరొక ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైష్ చాన్సలర్ డాక్టర్ బాబ్జీ మాట్లాడుతూ ఇంతటి మంచి ప్రసంగాన్ని ఏర్పాటుచేసినందుకు డాక్టర్ ఇండ్లను అభినందించారు. ఇలాంటి ప్రసంగాలు పలు చోట్ల మెడికల్ కళాశాలల్లో ఏర్పాటుచేస్తే కాబోయే డాక్టర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ షమరం, విజయవాడ చాప్టర్ అధ్యక్ష, కార్యదర్శిలుగా డాక్టర్ నవీన్, డాక్టర్ ఫవన్, డాక్టర్ విశాల్, డాక్టర్ విజయలక్ష్మితో పాటు మానసిక వైద్య శాస్త్రంలో పి.జి. చేస్తున్న యువ డాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లోకేష్‌కి తెలుగు నేర్పండి : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలుగు నేర్పమని విజయబాబుకి సూచించిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ముందు మీ నాయకుడు నారా లోకేష్‌కి తెలుగు నేర్పాలని ఆనగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సూచించారు. శుక్రవారం ఆయన ఫోన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా మంగళగిరి నుండి పోటీ చేసిన నారా లోకేష్ ఆ నియోజకవర్గం పేరు పలకటం రాక మం దలగిరి అని సంబోధించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రికి తెలుగు భాష నేర్పించమని తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు విజయ బాబుకి సూచించడం విడ్డూరంగా ఉందన్నారు. మా ముఖ్యమంత్రి తెలుగును స్పష్టంగా పలుకుతారని మీ నాయకుడు లాగా మంగళగిరిని మందలగిరిగా ప్రశాంతతను ప్రశాంతత్తగా పలకరన్నారు. అందువల్ల నారా లోకేష్ కి ముందు తెలుగు నేర్పమని ఎమ్మెల్యే సలహా ఇచ్చారు. ఎప్పుడూ తెలుగు భాష గురించి మాట్లాడే బుద్ధ ప్రసాద్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా తెలుగు భాషా సంఘాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తెలుగు భాషపై అంత మమకారం అన్న బుద్ధ ప్రసాద్ తమ పిల్లలు, మనవరాళ్లకు ఇంగ్లీష్ మీడియంలో ఎందుకు చదువులు చెప్పించారని ప్రశ్నించారు. నీతులు చెప్పేముందు తాము ఆచరించి చూపాలని రమేష్ బాబు హితవు పలికారు.

రగ్బీని ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి

ఎపి రగ్బీ అసోసియేషన్ చైర్మన్ కొరగంజి జగన్



జగన్‌ను సత్కరిస్తున్న పలు క్రీడా సంఘాల ప్రతినిధులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: అంతర్జాతీయంగా ఎంతో ఆదరణ కలిగిన రగ్బీ క్రీడను రాష్ట్రంలో ఉన్నతస్థాయిలో నిలిపేందుకు కషి చేస్తానని ఎపి రగ్బీ అసోసియేషన్ చైర్మన్ కొరగంజి జగన్నాథరావు (జగన్) చెప్పారు. ఇటీవల కర్నూలులో జరిగిన ఎపి రగ్బీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడు కొరగంజి జగన్ రాష్ట్ర చైర్మన్‌గా, ప్రధాన కార్యదర్శి నాగళ్ల చంద్రకళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ కొత్తపేటలోని కొరగంజి కళ్యాణ మండపంలో పలు క్రీడా సంఘాలు, రగ్బీ క్రీడాకారులు జగన్, చంద్రకళను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. జిల్లా కేంద్రాల్లో రగ్బీ ఆడేందుకు ప్రత్యేకంగా క్రీడా మైదానాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా కోచ్‌లను నియమించేందుకు మంత్రి ఆర్‌కె రోజా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని కలిసి విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రగ్బీ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎంవి సత్యప్రసాద్, కోశాధికారి టి.తులసీరావు, సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సుగుణారావు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కోశాధికారి టి.శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయుడు కె.మధు, రెజ్లింగ్ కోచ్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు సబ్సిడీని వినియోగించుకోవాలి : చలసాని

ప్రజాశక్తి-తిరువూరు: పాడి రైతు సంక్షేమం మన మతం, అలుపెరగని సేవ మన అభిమతం కార్యక్రమాన్ని పాల శీతల కేంద్రం తిరువూరు క్లస్టర్ పరిధిలోని కొత్త లక్ష్మిపురంలో శుక్రవారం కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులందరు యూనియన్ అందించే సబ్సిడీ మీద సేమన్ వాడుకోవాలని, దాని వల్ల నాణ్యమైన దూడలు పుట్టడం జరుగుతుందన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ రైతులకు 10 ఫ్యాట్‌కి 80 రూపాయలు చెల్లించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సాంబశివమూర్తి, సంఘ అధ్యక్షురాలు టి.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.




శివశ్రీకి సత్కారం

ప్రజాశక్తి-తిరువూరు: ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తే ఏరంగంలోనైనా విజయం సాధించవచ్చునని ఎల్‌ఐసి తిరువూరు శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ శివశ్రీ అన్నారు. మచిలీపట్నం డివిజన్‌కు ఉద్యోగోన్నతిపై వెళ్తున్న శివశ్రీని తిరువూరు బ్రాంచ్ కార్యాలయంలో ఏజెంట్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌ఐసి కోట్లాది మంది ప్రజలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో రాజీవ్ గాంధీ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను నందిగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ షేక్ ఆరిఫ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర కిరణ్ క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీటర్ జోసెఫ్, పిసిసి సభ్యులు పాలెటి సతీష్, పీసీసీ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్, మంద వజ్రయ్యకర్ల, శ్యామ్, పెసరమల్లి శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



హజ్ యాత్రికులకు సాయంపై హర్షం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: హజ్ యాత్రికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక సహకారం అందించడంపై ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే హజ్ సౌకర్యాలపై ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా పరిశీలించి మైనార్టీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్ అహ్మద్ , హౌజ్ కమిటీ చైర్మన్ జనాబ్ బద్వేల్ గౌసుల్ అజమ్‌లకు హాజీలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారన్నారు. వారందరి సమిష్టి కృషి ఫలితంగా నేడు విజయవాడ నుండి పవిత్ర హజ్ యాత్రకు మార్గం సుగమం అయ్యిందని తెలిపారు. కేంద్ర మైనారిటీ శాఖ, కేంద్ర హజ్ కమిటీ వారి సాంకేతిక కారణాల వలన ప్రతి హాజీపై 80 వేల రూపాయలు అధిక బారం పడిందన్నారు. ఈఅంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే వారిపై ఎటువంటి భారం పడకుండా 14.21 కోట్ల రూపాయలు ప్రభుత్వం భరిస్తుందన్నారు. హజ్ యాత్రకు ధరఖాస్తుచేసుకున్న వారందరికీ వారి ఖాతాల్లోకి నేరుగా నగదును పంపించారని తెలిపారు. ముస్లిం సమాజం పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చూపిన ఔదార్యానికి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.



సామినేని విశ్వనాథం శత జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మాజీ సర్పంచ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సర్దార్ సామినేని విశ్వనాథం శత జయంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన కార్యక్రమంలో విశ్వనాథం చిత్రపటానికి ఆయన మనుమడు, వైసిపి యువనేత సామినేని వెంకటకష్ణ ప్రసాద్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ వద్ద పార్కులో, ఎస్‌జిఎస్ కళాశాల ఆవరణలో ఉన్న విశ్వనాథం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల వెంకటాచలం, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజీ), యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానిప్రసాద్, కార్మిక విభాగం అధ్యక్షులు గోగుల వెంకయ్య, వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ, కౌన్సిలర్ వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకటరామయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



నాడు నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-మైలవరం: జూన్ 2 నాటికి నాడునేడు పనులను పూర్తి చేయాలని జిల్లా ఏపీసి జి.మహేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో సిఆర్‌పి, పిటిఐఎస్ సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ రాంబాబు, ఎఎంఓ సురేష్, ఎంఈఓ రత్న శ్యాంబాబు పాల్గొన్నారు.

మద్దులపర్వలో డ్రోన్ సర్వే

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మద్దులపర్వ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకంలో డ్రోన్‌ల వినియోగం, వాటి పనితీరును జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు లేకుండా సమగ్ర భూ సర్వే పరిష్కారం చూపుతుందన్నారు.

తిరువూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కార్పొరేట్ కంపెనీలు శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించాయి. కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తిచేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్న అభ్యర్థులకు జాబ్‌మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీలరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ నరేశ్‌కుమార్ తెలిపారు. మొత్తం 12 ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు 419 మంది అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. 137 మంది ఎంపికవ్వగా 92 మంది ఉద్యోగాలు సాధించి తుది జాబితాలో చోటు దక్కించుకున్నారు.



విస్తృత పఠనానికి ఆంగ్లం అవసరం

ప్రజాశక్తి-తిరువూరు: ప్రపంచంలో దాదాపు 75 శాతం సమాచారం ఆంగ్ల భాషలోనే ఉందని, విస్తృత పఠనానికి ఆంగ్లం ఉపయోగపడుతుందని జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్ అన్నారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, నాగార్జున ఉన్నత పాఠశాలలో, గ్రంథాలయంలో నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్లను ఆయన శుక్రవారం సందర్శించి విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాధాన్యతను వివరించారు. మాతభాషను గౌరవిస్తూనే, ఆంగ్లం వంటి ఇతర భాషలు నేర్చుకోవాలని అన్నారు.

హోరాహోరీగా మహిళా చదరంగం పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని గేట్స్ ఇనిస్టిట్యూట్ మేనేజ్‌మెంట్ కళాశాల నందు జరుగుతున్న రాష్ట్ర స్థాయి మహిళా చదరంగం పోటీలు నువ్వా నేనా అనే విధంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం రెండవరోజు పోటీలను నగరపాలక సంస్థ ఫైర్ ఆఫీసర్ అండ్ స్పోర్ట్ డైరెక్టర్ టి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగంలో మహిళలు రాణించడం వలన ఏరంగంలోనైనా ఉన్నతమైన స్థాయిలో చురుకుగా ఉంటారన్నారు. సమాజాన్ని మార్చే శక్తి మహిళలకే ఉంటుందని తెలిపారు. పోటీలలో భాగంగా మూడు, నాలుగు రౌండ్లు ముగిసేనాటికి ఎన్‌టిఆర్ జిల్లా టాప్ షీడ్ క్రీడాకారిణి ఉమెన్ ఫిడే మాస్టర్ జి.లాస్య, గుంటూరు క్రీడాకారిణి మోహితపై గెలుపొందారు. రెండవ సీడ్ క్రీడాకారిణి ఉమెన్ ఫిడే మాస్టర్ కె.సాయి నిరుపమతో కాకినాడకు చెందిన కె.వెంకట ద్రాక్షన్య డ్రా చేసి తోటి క్రీడాకారులను ఆశ్చర్యపరచారు. మహిళా చదరంగం పోటీలు నువ్వా నేనా అన్నట్లుగా ఉత్కంఠభరితంగా జరుగుతున్నాయి. పోటీలను టోర్నమెంట్ చీఫ్ ఆర్డిటర్ మందుల రాజీవ్ పర్యవేక్షించగా కార్యక్రమంలో టోర్నమెంట్ డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ షేక్ నబి, ఫిడే ఆర్బిటర్ చంద్రమౌళి, టోర్నమెంట్ అబ్జర్వర్‌గా ఎస్.కె. ఖాసిం, మేనేజర్ కె.రాజన్ డేవిడ్, ఏ.సురేష్, గేట్స్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ప్రేరణ శిక్షణ ప్రారంభం



ప్రజాశక్తి-గంపలగూడెం: ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు ఉపాధ్యాయులకు నిర్వహించనున్న ప్రేరణ శిక్షణా తరగతులు శుక్రవారం గంపలగూడెంలో ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో జరగనున్న శిక్షణకు ఉమ్మడి గుంటూరు, కృష్ణ, వెస్ట్ గోదావరి జిల్లాల సోషల్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్స్ మాట్లాడుతూ దేశ సమగ్రత, జాతీయ భావం, ఉత్తమ పౌరుడిగా విద్యార్థిని తీర్చిదిద్దడం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని ప్రథమ కర్తవ్యమన్నారు. బోధనలో మెళుకువలు వివరించారు. పాఠ్యపుస్తకాల పరిచయం, అందులోని తాత్విక అంశాల గురించి వివరించారు. ఎన్‌సిఎఫ్ 2005, ఏపీఎస్‌ఈఎఫ్ 2011, నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 విషయమై చర్చించారు. సాంఘిక శాస్త్ర విద్యా ప్రమాణాలు ఆరు రకాలుగా ఉంటాయని తెలిపారు. విషయ అవగాహన, పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందించుట, పట్టణ నైపుణ్యాలు, ప్రశంస లేదా సున్నితత్వం అనే అంశాల గురించి ఉపాధ్యాయులకు తెలిపారు. సాంఘిక శాస్త్ర ల్యాబ్ ఎలా నిర్వహించాలి, బోధన ఉపకరణాలు ఎలా తయారు చేసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఆర్.ప్రసాదరావు రిసోర్స్ పర్సన్స్ ప్రతినిధిగా వ్యవహరించారు. కృష్ణాజిల్లా ఏపీసి మహేశ్వరరావు కోర్స్ డైరెక్టర్ కాగా, నందిగామ డివైఈవో ఎం.వెంకటప్పయ్య కోఆర్డినేటర్‌గా, స్థానిక మండల విద్యాశాఖ అధికారి బి.సోమశేఖర్‌నాయక్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రిన్సిపాల్ శైలజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు 166 మందికి పది మంది రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-భవానీపురం

ప్రభుత్వం అమరావతిలో ఇళ్లపట్టాలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి శుక్రవారం భవానీపురం బ్యాంక్ సెంటర్ వద్ద 38, 39, 40, 41 డివిజన్ల లబ్దిదారులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, గుడివాడ నరేంద్ర రాఘవ, ఇర్ఫాన్, వైసీపీ నాయకులు కేసరి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

